క్లుప్తంగా

బీసీలందరికీ బీసీబంధు ఇవ్వాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బీసీలందరికీ బీసీ బంధు ఇవ్వాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగ్‌రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. బీసీలందరికీ బీసీ బంధు, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం తహసీల్దా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేదర్ గుప్తా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, కౌన్సిలర్లు రత్నపురం బలరాం, ఉదయగిరి విజయకుమార్, జనగాం కవితా నర్సింహ చారి, నాయకులు డీఎల్‌ఎస్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బద్దం బాల్‌రెడ్డి, ఉడుత భాస్కర్, కపిల్, శ్రీశైలం, వేణు, విజయ్, సుమిత్ర, వైజయంతి పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : పట్టణంలో నిర్వహించనున్న ప్రజా గాయకుడు గద్దర్, ప్రముఖ జర్నలిస్టు జహీరుద్దీన్ సంతాప సభను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ కాశపాక మహేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద సంతాప సభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాసాల బాలస్వామి, రమేష్, భాస్కర్, హాజీ, నర్సింహ పాల్గొన్నారు.

భువనగిరి : తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగాయకుడు గద్దర్, జహీరుద్దీన్ సంతాప సభకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాపోలు పవన్ కుమార్, కావలి యాదయ్య, శీలం స్వామి, పల్లెర్ల రామ్ చందర్, బుంగమట్ల శ్రీశైలం,పల్లెర్ల సుధాకర్ పాల్గొన్నారు.

బాడీ ఫ్రీజర్ అందజేత

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి శుక్రవారం బాడీ ఫ్రీజర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుగు శోభసోమయ్య, ఎస్‌కె.సాజిద్ పాషా, ఉపసర్పంచ్ మాదాను జోజప్ప, యాదగిరి, గంగమల్లు, బీఆర్‌ఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

భువనగిరి : ఈ నెల 21న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. శుక్రవారం మండలంలోని అనాజీపురం గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మల్లేశం, శ్రీనివాస్, వెంకటేశం, బాలయ్య, జహంగీర్, కిషన్, బాలకృష్ణ పాల్గొన్నారు.

నాణ్యత పాటించని కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామ బిక్కేరువాగులో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చెక్‌డ్యాం నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, న్యాయవాది పల్రెపాటి యుగంధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం సదర్శాపురం గ్రామ బిక్కేరు వాగులో దెబ్బతిన్న చెక్ డ్యామ్‌ను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అవిలిమల్లు, సురేష్, గూడెపు నాగరాజు, మధు, సమ్మన్న, వెంకటయ్య, వినోద్ ఆయన వెంట ఉన్నారు.

మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

మోత్కూరు: మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల విద్యార్థులను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎ స్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, ఇంజ ప్రశాంత్, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

సాంస్కృతిక అఖండ భారతాన్ని సాధించాలి

భువనగిరి : సాంస్కృతిక అఖండ భారతాన్ని సాధించాల్సిన అవసరం ఉందని హిందూ వాహిని ప్రాంత నాయకులు చెన్నమోని శ్రీనివాస్ అన్నారు. హిందూ వాహిని పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం అఖండ భారత్ వికాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ప్రాంత నాయకులు గీస ఆనంద్, పట్టణ అధ్యక్షుడు రత్నపురం ప్రవీణ్, రామరాజు, భరత్, కడారి శివ, శ్రీధర్, సందీప్, రవికిరణ్, భాను పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు ప్రశంసాపత్రం

తుర్కపల్లి : మండల పోలీస్ స్టేషన్‌లో టెక్నికల్ సీసీటీఎన్‌ఎస్ విభాగంలో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మామిడి శివకుమార్ శుక్రవారం రాచకొండ కమీషనర్ డీఎస్ చౌహాన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, రివార్డును అందుకున్నారు. తొందరగా కేసులు చేదించడంతో పాటు కేసులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరించినందుకు ప్రశంసా పత్రం, రివార్డును అందజేసినట్లు తెలిపారు.

బహుజన పోరాటయోధుడు సర్వాయి పాపన్న

భువనగిరి : తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని హన్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కుడుదుల నగేష్, సినీహీరో పంజాల జై హింద్‌గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాండు, ర్యాకల శ్రీనివాస్, నాగపూరి కృష్ణ పాల్గొన్నారు. గ్రామంలో ఆవిష్కరించిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి భువనగిరి కౌన్సిలర్ జనగాం కవితా నర్సింహ చారి నివాళులర్పించారు.

భువనగిరి ఖిలా వద్ద..

పట్టణంలోని ఖిలా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్, పంజాల రామాంజనేయులుగౌడ్, తీన్మార్ మల్లన్న, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, శ్యామ్, వేణు, ఆంజనేయులు, రాజు, కిరణ్ పాల్గొన్నారు.

బందసోమారం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో..

పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని బండ సోమారం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, సర్పంచ్ నానం పద్మకృష్ణగౌడ్, ఉప సర్పంచ్ యాట రమేష్, నల్లమాస ఇస్తారి, మాజీసర్పంచ్ ఐలయ్య, కుమార్, నల్లమాస నరేష్, నిర్మలాదేవి, కవిత, వల్లందాస్ దీపిక, మంగ, స్వామి, మల్లేష్, సత్యనారాయణ, లాలయ్య, వెంకటేష్ పాల్గొన్నారు. కూనూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి సర్పంచ్ అంకర్ల మురళీ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పరమేశ్వర్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్ పాల్గొన్నారు. పాపన్న విగ్రహానికి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగొర్ల మోదిరాందేవ్ యాదవ్ నివాళులర్పించారు. ఏబీవీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ, జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, శివ, సాయి, సాయిరామ్ ఉన్నారు. భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు పాపన్న విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కిష్టయ్య, కౌన్సిలర్లు ఏవీ కిరణ్‌కుమార్, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

మోత్కూరు: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపల్, మండల పరిషత్ కార్యాలయాలు, గీత సొసైటీ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి, బీఎస్పీల ఆధ్వర్యంలో పాపన్న విగ్రహానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్ రెడ్డి, గీత సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య, కార్యదర్శి మెరుగు యాదగిరి, ప్రతినిధులు దబ్బెటి రమేష్, శ్రీనివాస్, నర్సింహ, బీఎస్పీ మండల అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగేశ్వర్ రావు, అవిశెట్టి అవిలిమల్లు, మైసయ్య, గన్నెపాక నవీన్, దేవాంజీ, ఉప్పలయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, ఎంపీడీఓ రాములు, గుత్త ప్రేంచందర్‌రెడ్డి, వెంకటేశం, శ్రీరాములు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బాలమణి, గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్, మహేందర్ గౌడ్, జూకంటి ప్రవీణ్‌కుమార్, పల్లె సంతోష్ గౌడ్, నరేష్, కొండం రాజు, డొంకెన మహేందర్ గౌడ్, బొంగోని ఉప్పలయ్య గౌడ్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మహబూబ్‌పేట, బాహుపేట, మసాయిపేట గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడకలను శుక్రవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గౌడ సంఘం అధ్యక్షులు గాజుల రఘుపతి, గాజుల శ్రీనివాస్, రాజు, ప్రశాంత్, బాలరాజ్, శ్రీశైలం పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల పరిషత్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, పీఆర్ ఏఈ సునిత, ఏపీఓ రమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, నాయకులు తండ శ్రీశైలం గౌడ్, ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, టీఏలు నిర్మల, యాదిరెడ్డి పాల్గొన్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బీసు చందర్ గౌడ్, నర్సయ్య, నాతి రాజు, పానగాని జహంగీర్ గౌడ్, సత్తయ్య, శేఖర్ పాల్గొన్నారు.

గుండాల: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్, సుదగాని రామచంద్రయ్య, రాములు, పరశురాములు, మండల కోఆప్షన్ మెంబర్ ఎండీ.షర్ఫోద్దీన్, సర్పంచ్ చిందం వరలక్ష్మీప్రకాష్, పురుషోత్తం, సత్యనారాయణ, సోమయ్య, యాదయ్య పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలోని పాపన్న సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. ఈ ఈకార్యక్రమంలో నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్, జైహింద్‌గౌడ్, శ్యామ్‌గౌడ్, వేణుగౌడ్, సత్తయ్య, వెంకటేష్, బాల్‌రాజు ఆగమయ్య, జంగయ్య, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

రామన్నపేట : దోపిడి, దౌర్జన్యాలకు వ్యతిరేఖంగా పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు అన్నారు. శుక్రవారం కల్లుగీత కార్మిక సంఘం, బీఎస్పీ ఆధ్వర్యంలో వేర్వేరుగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, కందుల హన్మంత్, పల్లె సత్యం, కల్లూరి జంగయ్య, పబ్బు స్వామి, సత్తయ్య, గోపగోని ధర్మరాజు, కూనూరు నరసింహస్వామి, మామిండ్ల రవి, మల్లయ్య, శ్రీశైలం, వెంకటేశం, ఆముద ఆంజనేయులు, రమేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంతో పాటు అమ్మనబోలు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్ఐ సునీల్, గాజుల బాలరాజు గౌడ్, గాదెగాని మాణిక్యంగౌడ్, కోల కృష్ణగౌడ్, మాటూరి నర్సింహులు, గాజుల స్వామి, వంగాల మల్లేష్, స్వామి, గడ్డం వెంకటయ్య ఉన్నారు.

అడ్డగూడూరు: సర్దార్ సర్వాయిపాపన్న ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, ఎంపీడీఓ చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, రమేష్, దేవాంజీ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శుక్రవారం కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేశ్‌గౌడ్, తండ వెంకటేశ్, మక్తాల పోచయ్యగౌడ్, చెర్కు భిక్షపతి, కండె యాదయ్య, చెర్కు అంజయ్య, యాదగిరి, సార బాలయ్యగౌడ్, మల్లయ్య, దుర్గాదాస్, నర్సింహ, శ్రీనివాస్, రమేశ్, మహేశ్ పాల్గొన్నారు.



భువనగిరి : సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి



ఆలేరురూరల్ : సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్



మోత్కూరు : సర్వాయి పాపన్న విగ్రహానికి నివాళులర్పిస్తున్న మందుల సామేల్



భువనగిరి : సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్



భూదాన్‌పోచంపల్లి : సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక

ఆలేరు రూరల్: బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత అన్నారు. పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో పాల్గొ ని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, వైఎస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్, పీఏసీఎస్ చైర్మన్ మల్లేష్, శంకర్ గౌడ్, గనగాని నరసింహులు, సీస మహేశ్వర్ పాల్గొన్నారు.

పెత్తందారి వ్యవస్థపై తిరుగుబాటు చేసిన గొప్ప వ్యక్తి పాపన్న

యాదగిరిగుట్ట: కల్లు గీసే కత్తిని తన ఆయుధంగా చేసుకుని పెత్తందారీ వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేందర్‌గౌడ్ అన్నారు. బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గౌడ భవన్ వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా నాయకులు కీసరి బాలరాజుగౌడ్, యాదగిరి గౌడ్, బందరాపు భిక్షపతి గౌడ్, బాల్‌నర్సయ్య, ఉపేందర్ గౌడ్, వెంకటేష్ గౌడ్, బాల్‌నర్సయ్య, మచ్చ నర్సింహ, గుండ్లపల్లి నరసింహ, లక్ష్మయ్య గౌడ్, శ్రీధర్, లింగం గౌడ్, ప్రవీణ్ గౌడ్, నరహరి పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మొత్కుపల్లి జ్యోతిప్రవీన్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహ రెడ్డి, ఎంపీడీఓ ఉమాదేవి, వైస్‌ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీ బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి పలుగుల నవీన్, శ్రీనివాస్‌యాదవ్, సతోషా, కనకలక్ష్మీ, ప్రతిభారాజేశ్‌నాయక్, మోహన్‌బాబునాయక్, సర్పంచ్ వనిత శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలగొని వెంకటేష్ గౌడ్, ఈశ్వర్ గౌడ్, బొందయ్య, బుడిద రాజు గౌడ్, నవీన్ గౌడ్, వెంకటేష్ గౌడ్, తిర్మల వెంకటేష్ గౌడ్, మహేష్ గౌడ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

భువనగిరి : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన సుమారు 50మంది నాయకులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి సమక్షంలో శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, సర్పంచ్ సత్తయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్, మాజీ సర్పంచ్ కొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : ప్రభుత్వ ఆస్పత్రుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ప్రగతి శీల యువజన సంఘం ఆధ్వర్యంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లికార్జున్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో 50 పడకలు, నియోజకవర్గం కేంద్రంలో 100 పడకల ఆస్పత్రిని నిర్మిస్తామని కేసీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయడం లేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అంబులెన్స్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో ప్రగతి శీల యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

డైనింగ్ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం

భువనగిరి : వలిగొండ మండలంలోని సంగం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మన ఊరు – మన బడిలో భాగంగా రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న భోజనశాల నిర్మాణ పనులను శుక్రవారం వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, సర్పంచ్ కేసరి రాం రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాడూరి యాదగిరి, ఉందాడి సత్యనారాయణ, అశోక్, లక్ష్మారెడ్డి, రావు హనుమంత రావు పాల్గొన్నారు. అనంతరం నూతన మండల తహశీల్దార్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రెడ్డి ని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి బాలయ్య, బద్దం నరేందర్ రెడ్డి, నర్సింహ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ భూక్య సుశీలరవీందర్

తుర్కపల్లి: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్నారు. సర్పంచ్ పడాల వనితశ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో క్రిమిటోరియమ్ నిర్మాణం ఎందుకు చేపట్టలేద ప్రశ్నించారు. హరితహారంలో భాగంగా ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారని, వాటికి ఎన్ని నిధులు కేటాయించారో తెలపాలని వీరారెడ్డి పల్లి ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ కోరారు. తుర్కపల్లి– కోనాపూర్ బీటీరోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వాసాలమర్రి ఎంపీటీసీ పలుగుల నవీన్ కోరారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మొత్కుపల్లి జ్యోతిప్రవీణ్, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహ రెడ్డి, ఎంపీడీఓ మానే ఉమాదేవి, వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీ బోరెడ్డి వనజహన్మంత్‌రెడ్డి, పలుగుల నవీన్, శ్రీనివాస్‌యాదవ్, కోమటిరెడ్డి సంతోషా, బోళ్ళ కనకలక్ష్మీ, ప్రతిభారాజేశ్‌నాయక్, మోహన్‌బాబునాయక్ , రహీమద్ షరీఫ్, సర్పంచ్‌లు పడాల వనితశ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, సత్యనారాయణ, లావణ్య, బాబునాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

భువనగిరిటౌన్ : బీబీనగర్ మండలం జియాపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 207 నుంచి అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి శుక్రవారం అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాళ్లు కవిత, సునంద, సంతోష ,లత, రమాదేవి, షమీమ్, లక్ష్మీ,సరోజ పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన గూడూరు

కలెక్టర్ వినయ్ కృష్ణా రెడ్డిని శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

అడ్డగూడూరు : సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా సెక్రెటరీ మోతుకు సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోటీఎస్‌యుటీఎఫ్ సోమేశ్వర్, చంద్రశేఖర్, రవికుమార్ పాల్గొన్నారు.

గుండాల: సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాని పీఆర్‌టీయూ జిల్లా ప్రధానకార్యదర్శి ధర్మారం వెంకటయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ సభ్యత్వాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జంపాల రాజు, బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, పురుగుల రాములు, రవి పాల్గొన్నారు.

వయ్యారిభామ కలుపు మొక్కపై అవగాహన

మోత్కూరు : వయ్యారిభామ కలుపు మొక్కపై నిర్వహిస్తున్న అవగాహన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మోత్కూరు ఉన్నత పాఠశాల విద్యార్థులతో స్థానికంగా ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు హాజరై వయ్యారిభామ కలుపు మొక్కల వల్లె కలిగే అనర్థాలను వివరించారు. కలుపు మొక్క నివారణ కోసం లీటర్ నీటిలో 50 గ్రాముల ఉప్పు కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాంప్రసాద్, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వెంకటాచారి పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బీబీనగర్ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామ పరిధిలోని మార్కెట్ యార్డ్‌కు కేటాయించి స్థలం ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం అయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ ప్రహరీ నిర్మించిన అనంతరం షెడ్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేంధర్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్, నిర్మల, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ బాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

భువనగిరి : ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. వలిగొండ మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం ప్రభుత్వం నుంచి మంజూరైన అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, జెడ్పీటీసీ వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల్ నర్సింహ, సర్పంచ్ బొల్ల లలితా శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్ కుందారపు యశోద, భాగ్యమ్మ, మమత నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, జ్యోతి, ఎమ్మె లింగ స్వామి పాల్గొన్నారు.



బీబీనగర్ : ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

యాదగిరిగుట్ట: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ముందుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం తుర్కపల్లి మండలం బద్దుతండాకు చెందిన బీజేపీ నాయకులు గూగులోతు లచ్చిరాం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోతు జగ్‌రాం, గంధమల్ల పరిధిలోని భీమారిగూడెంకు చెందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు బీమరి పెద్ద జహంగీర్, సీనియర్ నాయకులు బీమరి చిన్న జహంగీర్‌లతో పాటు సుమారు 250 మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంటే.. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అభివృద్ధికి అటంకాలు సృష్టిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, తుర్కపల్లి మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటి డైరెక్టర్ గూగులోతు మోతీరాంనాయక్, గుట్ట జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పీఏసీఎస్ డైరెక్టర్ భూక్య నర్సింహ నాయక్, బిల్యాతండా ఉపసర్పంచ్ భూక్యా లచ్చిరాం నాయక్, ఆయా మండలాల సెక్రటరీ జనరల్ శ్యాగర్ల పరమేష్, కసావు శ్రీనివాస్‌గౌడ్, ర్యాకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరినవారికి కండువాలు కప్పుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

సంక్షిప్త సమాచారం

బాధ్యతల స్వీకరణ

రాజాపేట : మండల తహసీల్దార్‌గా దామోదర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ నుంచి బదిలీపై ఇక్కడి వచ్చారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండల తహసీల్దార్‌గా అడెపు అండాలు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన జయమ్మ హైదరాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

విద్యార్థినులకు అవగాహన

సంస్థాన్ నారాయణపురం: జిల్లా మహిళ సాధికారత కేంద్రం, సఖీ కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో శుక్రవారం విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హర్షిత, శిరిషీ, నిఖిత, మనిషా తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామ పరిధిలో గల గురుకుల ఆర్మీ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జీవశాస్త్ర విభాగంలోని జన్యువు–ఆరోగ్య సంధానంపై విద్యార్థులకు హైదరాబాద్ సీసీఎంబీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడంతో పాటు విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పాండురంగశర్మ, ఎడ్యూకేషనల్ అధికారి కేధర్‌నాథ్, వైస్ ప్రిన్సిపల్ జాన్సీ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా భాస్కర్

రాజాపేట : తెలంగాణ ప్రాంత పద్మశాలీ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన సామల భాస్కర్‌ను నియమిస్తూ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేశారు. సామల భాస్కర్ నియామకం పట్ల పద్మశాలీ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

వీవర్‌సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సాయిబాబ

రామన్నపేట : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వీవర్‌సెల్ రాష్ట్రకార్యదర్శిగా సిరిపురం గ్రామానికి చెందిన సంగిశెట్టి సాయిబాబను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేతకార్మికుల సమస్యలపై పోరాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

ఎన్‌బీసీ జిల్లా అధ్యక్షుడిగా భిక్షమాచారి

చౌటుప్పల్ : జాతీయ వెనుకబడిన తరగతుల(ఎన్‌బీసీ) అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన దాసోజు భిక్షమాచారి నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు గందమళ్ల ఆనంద్‌గౌడ్ నియామక ఉత్తర్వులను అందజేశారు.

వృద్ధులకు చేతికర్రల పంపిణీ

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని రామాజీపేట గ్రామంలోని వృద్ధులు డాక్టర్ ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చేతికర్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సుశీలా దేవి, సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్ పాల్గొన్నారు.

బ్రిడ్జి కుంగడంతో పక్కకు ఒరిగిన లారీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల–రాఘవాపురం గ్రామాల మధ్య భీమలింగం ఫీడర్ చానల్ కాల్వ బ్రిడ్జి కుంగిపోవడంతో దానిపై వెళ్తున్న లారీ ఒక పక్కకు ఒరిగింది. మిర్యాలగూడ నుంచి అడుగు పిండి లోడుతో లారీ రాఘవాపురం మీదుగా మోటకొండూరుకు వెళ్తుండగా.. కూరెల్ల సమీపంలో శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జి మీదికి రాగానే బ్రిడ్జి కుంగిపోవడంతో లారీ ఒక పక్కకు ఒరిగింది. లారీని క్రేన్ సహాయంతో బయటకు తీశారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

రామన్నపేట : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సీడీపీఓ శాగంటి శైలజ అన్నారు. మండలంలోని బోగారం గ్రామంలో నిర్వహించిన శుక్రవారం సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ హేమలత, మేడి శోభ, బత్తుల వసంత, జెల్ల సంధ్య పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరులకు నివాళి

ఆత్మకూరు(ఎం): 2006 ఆగస్టు 18న పోలీస్‌స్టేషన్‌పై జరిగిన నక్సలైట్ల మెరుపు దాడిలో మృతి చెందిన ఎస్ఐ చాంద్‌పాష, ఏఎస్ఐ సుల్తాన్ మోహినోద్దీన్, హోంగార్డు లింగయ్య చిత్రపటాలకు శుక్రవారం ఎస్ఐ దొమ్మేటి నాగరాజు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనువాసరావు, రామచంద్రయ్య, శ్రీను, గాయత్రి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

మోటకొండూర్: మండలంలోని మాటూర్, అమ్మనబోలు గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ పైళ్ల ఇందిర, జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డిలు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పోతిరెడ్డి స్వప్నస్కైలాబ్ రెడ్డి, యాదయ్య, బీస కృష్ణంరాజుగౌడ్, పన్నాల నవీన్‌రెడ్డి, సునీల్, బురాన్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీకి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్ గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిలర్లు గౌళికార్ అరుణ, సురేందర్, మమత, శ్రీధర్‌గౌడ్, నరహరి, చంద్రం, పవన్, బాల య్య పాల్గొన్నారు.

ఆలయాల్లో శ్రావణమాస పూజలు



భువనగిరి : సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

భువనగిరి : పట్టణంలోని పలు ఆలయాల్లో శుక్రవారం శ్రావణమాస పూజలు నిర్వహించారు. స్థానిక కన్యకాపరమేశ్వరాలయంలో అమ్మవారిని గాజులతో అలంకరించారు. అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ పరిధిలో గల రమణేశ్వరంలో శుక్రవారం శ్రావణమాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. దశ మహా విద్యా దేవతల ప్రతిష్ఠాపనలో భాగంగా రమణానంద మహర్షి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి భవానీ, శివపుత్రిక శివాని, భక్తులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం మహిళలు కుంకుమార్చన పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జ్ఞాన ప్రతిష్ఠాపన చైర్మన్ గున్నా విజయలక్ష్మి, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీబీ.కృష్ణారావు, యానాల ప్రభాకర్‌రెడ్డి, మంజుల, పోలోజు శ్రీలత, భాస్కర్, మురళి, సాయిలు, ఆంజనేయులు, మైనేని వాణి, పావని, లక్ష్మీ, జ్యోతి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.